22-10-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

" మధురమైన పిల్లలారా - అన్నింటికంటే మధురమైన పదము " బాబా." మీ నోటి నుండి సదా " బాబా, బాబా " అనే మాట వెలువడుతూ ఉండాలి. అందరికీ శివబాబా పరిచయమిస్తూ ఉండండి. "

ప్రశ్న :- సత్యయుగంలో మనుష్యులే కాదు జంతువులు కూడా జబ్బు పడవు ఎందుకు ?

జవాబు :- ఎందుకంటే సంగమ యుగములో బాబా సర్వాత్మలకు మరియు ఈ బేహద్ సృష్టికి ఎలా ఆపరేషన్ చేస్తారంటే రోగానికి నామ-రూపాలు కూడా ఉండవు. తండ్రి అవినాశి సర్జన్. ఇప్పుడు మొత్తం సృష్టి అంతా రోగగ్రస్థమై ఉంది. ఈ సృష్టిలో మళ్ళీ దుఃఖానికి నామ-రూపాలే ఉండవు. ఇక్కడ ఉన్న దుఃఖాల నుండి తప్పించుకునేందుకు చాలా చాలా సాహసవంతులుగా అవ్వాలి.

పాట :- మిమ్ములను పొందుకొని మేము ప్రపంచాన్నే పొందుకున్నాము.... (తుమ్హే పాకే హమ్ నే,....)

ఓంశాంతి. రెండుసార్లు అనవచ్చు. డబుల్ ఓంశాంతి. ఆత్మ తన పరిచయమునిస్తూ ఉంది. "నేను ఆత్మ శాంతి స్వరూపాన్ని. నా నివాస స్థానము శాంతిధామము." మనమంతా బాబా సంతానము. ఆత్మలన్నీ ఓం అని అంటాయి. అక్కడ మనమంతా భాయి-భాయి(సోదరులము)గా ఉంటాము. ఇక్కడకు వచ్చి సోదరీ - సోదరులుగా అవుతాము. ఇప్పుడు సోదరీ-సోదరుల సంబంధముతో ప్రారంభమౌతుంది. అర్థము చేయిస్తున్నారు - మీరంతా నా సంతానం. బ్రహ్మకు కూడా మీరు సంతానమే. అందువలన సోదరీ-సోదరులు. మీ మధ్య ఇక ఏ ఇతర సంబంధమూ లేదు. ప్రజాపిత బ్రహ్మ సంతానము బ్రహ్మకుమార-కుమారీలు. పాత ప్రపంచాన్ని పరివర్తన చేసేందుకు తండ్రి ఈ సమయములోనే వస్తారు. తండ్రి బ్రహ్మ ద్వారానే మళ్ళీ నూతన సృష్టిని రచిస్తారు. బ్రహ్మతో కూడా సంబంధముంది కదా. ఇది చాలా మంచి యుక్తి. అందరూ బి.కె.లే. స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయాలి. అంతేకాక స్వయాన్ని సోదరీ-సోదరునిగా భావించాలి. అపవిత్ర దృష్టి ఉండరాదు. ఈ లోకములో అయితే కుమారీ-కుమారుల వయస్సు పెరిగే కొలది, దృష్టి అపవిత్రం అవుతూ ఉంటుంది. అపవిత్ర(క్రిమినల్) కర్మలు చేస్తుంటారు. అపవిత్ర కర్మలు రావణ రాజ్యములో జరుగుతాయి. సత్యయుగంలో అపవిత్ర కర్మలు జరగవు. అపవిత్రత అనే పదము కూడా ఉండదు. ఇక్కడ నేర కర్మలు ఎన్నో జరుగుతాయి. ఇక్కడ నేరము చేసిన వారికి కోర్టులు మొదలైనవి ఉంటాయి. అక్కడ కోర్టులు మొదలైనవి ఉండవు. ఆశ్చర్యంగా ఉంది కదా, జైళ్ళు ఉండవు, పోలీసులు ఉండరు, దొంగలు మొదలైనవారూ ఉండరు. ఇవన్నీ దుఃఖమిచ్చే విషయాలు. ఇక్కడ ఇవన్నీ జరుగుతూ ఉన్నాయి. అందువలన పిల్లలకు తెలుపుచున్నారు - ఇది సుఖ-దుఃఖాల, ఓటమి-గెలుపుల ఆట. దీనిని మీరు మాత్రమే అర్థము చేసుకుంటారు. మాయతో ఓడిపోతే ఓటమి..... మాయతో గెలుస్తే గెలుపు..... అన్న గాయనము కూడా ఉంది. తండ్రి వచ్చి మాయ పై అర్ధకల్పానికి విజయము చేకూర్చుతారు. మళ్ళీ అర్ధకల్పము ఓడిపోవలసి వస్తుంది. ఇది కొత్త మాటేమీ కాదు. ఇది సాధారణ చాలా చిన్న పైసకు విలువ చేసే మాట. మళ్ళీ నన్ను స్మృతి చేస్తే అర్ధకల్పము కొరకు మీ రాజ్యభాగ్యాన్ని తీసుకుంటారు. రావణరాజ్యంలో నన్ను మర్చిపోతారు. రావణుడు శత్రువు. రావణుని ప్రతి సంవత్సరం భారతీయులే

తగులబెడ్తారు. ఏ దేశములో భారతీయులు ఎక్కువగా ఉంటారో, అక్కడ కూడా తగులబెడ్తూ ఉంటారు. ఇది భారతదేశములోని ధర్మ ఉత్సవమని అంటారు. దశరా జరుపుకునేటప్పుడు - అది హద్దులోని విషయమని పిల్లలు అర్థము చేయించాలి. ఇప్పుడు విశ్వమంతటి పై రావణ రాజ్యముంది. కేవలం లంక పై మాత్రమే కాదు. విశ్వము చాలా పెద్దది కదా. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఈ సృష్టి అంతా సాగరము పై నిల్చొని ఉంది. భూమి క్రింద ఒక నంది లేక ఆవు ఉందని దాని కొమ్ము పై సృష్టి నిలబడి ఉందని మనుష్యులంటారు. అది అలసిపోతే కొమ్ము మారుతుందని అంటారు. ఇటువంటి విషయమేదీ లేదు. భూమి నీటి పై ఉంది. భూమికి నలువైపులా నీరే నీరుంది. ఇప్పుడు ప్రపంచమంతా రావణ రాజ్యముంది. మళ్ళీ రామరాజ్యము లేక ఈశ్వరీయ రాజ్యస్థాపనార్థము తండ్రి రావలసి వస్తుంది. కేవలం ఈశ్వరుడు అన్న వెంటనే, ఈశ్వరుడు సర్వశక్తివంతుడని, అన్నీ చేయగలడని అంటారు. ఇది సరియైన మహిమ కాదు. అటువంటి వారికి ఈశ్వరుని పై అంతటి ప్రేమ ఉండదు. ఈశ్వరుడంటే ఇక్కడ తండ్రి. బాబా అంటూనే వారసత్వము లభిస్తుంది. శివబాబా అంటున్నారు - సదా "బాబా - బాబా" అంటూ ఉండాలి. ఈశ్వరుడు లేక ప్రభువు మొదలైన పదాలు మర్చిపోవాలి. బాబా అంటున్నారు - నన్నొక్కరినే స్మృతి చేయండి(మామేకమ్ యాద్ కరో). ప్రదర్శని మొదలైనవాటిలో కూడా ఇతరులకు తెలుపునప్పుడు మాటిమాటికి శివబాబా పరిచయమివ్వండి. శివబాబా ఒక్కరు మాత్రమే అత్యంత ఉన్నతులు. వారిని గాడ్‌ఫాదర్ అని అంటారు. ముసల్మానులు వారిని అల్లా అని అంటారు. ఉదయము10 నిముషాలు కూర్చొని ఖురాన్ చదువుతారు. ఖురాన్‌ను అల్లామియ్యా చెప్పారు - ఎవ్వరికీ దుఃఖమునివ్వరాదు. ఇది చేయరాదని చెప్పారు. అయితే బాబా చెప్పారని భావించరు. బాబా అనే పదము అన్నిటికంటే చాలా మధురమైనది. శివబాబా - శివబాబా అని నోటి నుండి వెలువడ్తుంది. నోరు మనుష్యులదే కదా. గోముఖము అయ్యేందుకు వీలు లేదు. మీరు శివశక్తులు మీ నోటి నుండి జ్ఞానామృతము వెలువడ్తుంది. మీ పేరును ప్రసిద్ధము చేసేందుకు గోముఖము అని అన్నారు. గంగా నదిని అలా అనరు. ముఖ కమలము(నోరు) నుండి అమృతము ఈ సమయంలోనే వెలువడ్తుంది. జ్ఞానామృతము త్రాగిన తర్వాత విషము త్రాగరాదు. అమృతము త్రాగినందుకు మీరు దేవతలుగా అవుతారు. ఇప్పుడు అసురులను దేవతలుగా చేసేందుకు నేను వచ్చాను. ఇప్పుడు మీరు దైవీ సంప్రదాయులుగా అవుతున్నారు. సంగమయుగము ఎప్పుడు ఎలా అవుతుందో ఎవ్వరికీ తెలియదు. మేము బి.కెలము, పురుషోత్తమ సంగమ యుగములో ఉన్నామని మీకు తెలుసు. మిగిలినవారంతా కలియుగములో ఉన్నారు. మీరు చాలా కొద్దిమందే ఉన్నారు. మీకు వృక్ష జ్ఞానము కూడా ఉంది. వృక్షము మొదట చిన్నదిగా ఉండి తర్వాత వృద్ధి చెందుతుంది. పిల్లలు తక్కువగా ఎలా పుట్టాలని చాలా పరిశోధనలు జరుపుతున్నారు. కాని నరుడు ఒకటి కోరితే జరిగేది వేరొకటి తమ్ముడా..... అందరూ తప్పకుండా మరణించాల్సిందే. పంటలు బాగా పండి ఉంటాయి. వర్షము కురిసిందంటే ఎంతో నష్టము జరుగుతుంది. ప్రకృతి ఆపదలు ఎవ్వరూ అర్థము చేసుకోలేరు. ఏ మాట పైనా నమ్మకము లేదు. పంటలు పండిన తర్వాత వడగళ్ళ వర్షము కురిస్తే ఎంత నష్టము జరుగుతుంది! వర్షము కురవకపోయినా నష్టమే. వీటిని ప్రాకృతి ఆపదలని అంటారు. ఇవి చాలా జరుగుతాయి. వీటి నుండి తప్పించుకునేందుకు చాలా సాహసవంతులుగా అవ్వాలి. ఎవరికైనా ఆపరేషన్ జరుగుతుంటే, కొంతమంది చూడలేక చూస్తూనే స్మృతి తప్పిపోతారు. ఇప్పుడు మొత్తం ఛీ-ఛీ

ప్రపంచానికి ఆపరేషన్ జరుగుతుంది. తండ్రి అంటున్నారు - నేను వచ్చి అందరికి ఆపరేషన్ చేస్తాను. సృష్టి అంతా రోగగ్రస్థమై ఉంది. తండ్రిని అవినాశి సర్జన్ అని కూడా అంటారు. వారు విశ్వమంతటికి ఆపరేషన్ చేసిన తర్వాత విశ్వము పూర్తి దుఃఖ రహితంగా అవుతుంది. ఎంత గొప్ప సర్జన్. వారు ఆత్మల ఆపరేషన్‌తో పాటు బేహద్ సృష్టి అంతటికి కూడా ఆపరేషన్ చేయువారు. అక్కడ మానవులకే కాదు, జంతువులకు కూడా రోగాలుండవు. తండ్రి తన పాత్రను, పిల్లల పాత్రను అర్థం చేస్తున్నారు. దానినే రచన ఆదిమధ్యాంతాల జ్ఞానమని అంటారు. ఇది మీరు మాత్రమే తీసుకుంటున్నారు. పిల్లలకు మొట్టమొదట ఈ ఖుషీ ఉండాలి.

ఈ రోజు సద్గురువారము. సదా సత్యమే పలకాలి. వ్యాపారములో కూడా సత్యము చెప్పండి అని అంటారు కదా. మోసము చేసే మాటలు మాట్లాడకండి. అయినా లోభము వలన ఎక్కువ ధర చెప్పి వ్యాపారము(బేరము) చేస్తారు. సత్యము ఎవ్వరూ ఎప్పుడూ చెప్పడం లేదు. అసత్యమే అసత్యము చెప్తున్నారు. అందుకే సత్యమును స్మృతి చేస్తారు. సత్యమైన పేరు(సత్ నామ్) తోడుగా ఉంటుందని అంటారు కదా. బాబా సత్యమైనవారని వారు మాత్రమే ఆత్మలైన మన వెంట వస్తారని మీకు తెలుసు. ఇప్పుడు సత్యముతో ఆత్మలైన మీ స్నేహము జరిగింది. అందువలన మీరు మాత్రమే వారి వెంట వెళ్తారు. శివబాబా వచ్చారని వారిని సత్యమని అంటారని మీకు తెలుసు. వారు ఆత్మలైన మనలను పవిత్రంగా చేసి ఒకేసారి తమ వెంట తీసుకెళ్తారు. సత్యయుగంలో ఈ రామ నామము సత్యము లేక సత్యనామము తోడుగా ఉంటుందని అనరు. తండ్రి అంటున్నారు - ఇప్పుడు నేను పిల్లలైన మీ వద్దకు వచ్చాను. కనుల పై కూర్చోబెట్టుకొని తీసుకెళ్తాను. ఈ కనులు కాదు, మూడవ నేత్రము. ఈ సమయంలో తండ్రి వచ్చారని వెంట తీసుకెళ్తారని మీకు తెలుసు. శంకరుని పెళ్లి ఊరేగింపు కాదు. ఇది శివుని పిల్లల పెళ్లి మెరవణి. వారు పతులకు పతి కూడా అయ్యారు. మీరంతా వధువులు, నేను వరుడను. మీరంతా ప్రేయసులు. నేను ప్రియుడను అని అంటున్నారు. ప్రియుడు ఒక్కరే ఉంటారు కదా. మీరు ప్రియతముడనైన నాకు అర్ధకల్పము నుండి ప్రేయసులు. ఇప్పుడు నేను వచ్చాను. అందరూ భక్తులే. భక్తులను రక్షించేవారు భగవంతుడు. ఆత్మ శరీరముతో పాటు భక్తి చేస్తుంది. సత్య-త్రేతా యుగాలలో భక్తి ఉండదు. భక్తికి ఫలమును సత్యయుగంలో అనుభవిస్తారు. దానిని ఇప్పుడు నేను పిల్లలకు ఇస్తున్నాను. వారు మీ ప్రియుడు, వారు మిమ్ములను వెంట తీసుకెళ్తారు. తర్వాత మీ పురుషార్థ అనుసారము వెళ్లి రాజ్యభాగ్యము తీసుకుంటారు. ఇది ఎక్కడా వ్రాయబడలేదు. శంకరుడు పార్వతికి అమరకథను వినిపించాడని అంటారు. మీరంతా పార్వతులు. నేను కథను వినిపించే అమరనాథుడను. అమరనాథుడని ఒక్కరినే అంటారు. తండ్రి అత్యంత ఉన్నతులు. వారికి తమ దేహము లేదు. వారంటున్నారు - నేను అమరనాథుడను. పిల్లలైన మీకు అమరకథను వినిపిస్తున్నాను. శంకరుడు పార్వతి ఇచ్చట ఎక్కడ నుండి వచ్చారు? వారు సూక్ష్మవతనంలో ఉంటారు. అక్కడ సూర్య-చంద్రుల ప్రకాశము కూడా ఉండదు.

సత్యమైన తండ్రి ఇప్పుడు మీకు సత్యమైన కథను వినిపిస్తున్నారు. తండ్రి తప్ప సత్యమైన కథను ఎవ్వరూ వినిపించలేరు. వినాశనమయ్యేందుకు సమయం పడ్తుందని కూడా మీకు తెలుసు. ఈ భవనాలు మొదలైనవన్నీ క్రింద కూలిపోయి నాశనమైపోతాయి. భూకంపాల వలన ఎంతో నష్టము జరుగుతుంది. ఎంతోమంది మరణిస్తారు. మీ చిన్న వృక్షము మాత్రము మిగిలి ఉంటుంది. ఢిల్లీ

ఫరిస్తాన్‌గా(స్వర్గంగా) అవుతుంది. ఒక్క ఫరిస్తాన్‌లో మాత్రమే లక్ష్మీనారాయణుల రాజ్యముంటుంది. ఎన్నో పెద్ద పెద్ద భవనాలు తయారవుతాయి. బేహద్ జాగీరు లభిస్తుంది. మీరు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ఇతని(బ్రహ్మ) బాల్యంలోనే ధాన్యము ఎంత చౌకగా ఉండేది! మరి సత్యయుగంలో ఇంకా ఎంత చౌకగా ఉంటుంది. ఒక్కొక్కరి ఇల్లు, భూమి ఢిల్లీ అంత ఉంటుంది. మంచినీటి పై నదీతీరాలలో మీ రాజ్యపాలన జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ దేనికీ కొరత ఉండదు. లేనిదంటూ ఏమీ ఉండదు. సదా ఆహారము లభిస్తూనే ఉంటుంది. అక్కడి ఫలపుష్పాదులు కూడా చాలా పెద్దవిగా ఉండడం చూస్తారు. మీరు శూబీ రసము తాగి వస్తారు. అక్కడ తోటమాలి ఉన్నారని చెప్తారు. ఇప్పుడు మాలి వైకుంఠములో లేక నదీ తీరములో ఉంటారు. అక్కడ చాలా తక్కువ మంది ఉంటారు. ఇప్పుడున్న ఎన్నో కోట్లమంది ఎక్కడ? 9 లక్షల మంది ఎక్కడ? అన్నీ మీవిగానే ఉంటుంది. తండ్రి ఎటువంటి రాజ్యమునిస్తారంటే దానిని ఎవ్వరూ మన నుండి లాక్కోలేరు. ఆకాశము, భూమి అన్నింటికి మీరు యజమానులుగా ఉంటారు. పాట కూడా పిల్లలు విన్నారు. ఇటువంటి పాటలు 6-8 ఉన్నాయి. వాటిని వింటూనే అపారమైన సంతోషము కలుగుతుంది. స్థితిలో ఏదైనా అలజడి ఉంటే పాటలు వినండి. ఇవి సంతోషము కలిగించే పాటలు. మీకు వాటి అర్థము కూడా తెలుసు. మిమ్ములను హర్షితముఖులుగా చేసేందుకు బాబా చాలా యుక్తులు తెలుపుతున్నారు. 'బాబా అంత సంతోషంగా ఉండడం లేదు' అని బాబాకు వ్రాస్తారు. మాయ తుఫానులు వస్తాయి. మాయ తుఫానులు వస్తే మీరు సంతోషంగా వాయిద్యాలు వాయించండి(పాటలు వినండి). సంతోషము కొరకు పెద్ద పెద్ద మందిరాల ముఖ ద్వారాల వద్ద భజంత్రీలు మ్రోగుతూ ఉంటాయి. బొంబాయిలో మాధవబాగ్‌లో లక్ష్మీనారాయణ మందిర ముఖ ద్వారములో కూడా భజంత్రీలు మ్రోగుతూ ఉంటాయి. మీరు సినిమా పాటలు ఎందుకు వింటున్నారు? అని మిమ్ములను ప్రశ్నిస్తారు. ఇవి కూడా డ్రామానుసారము పనికి వచ్చేవని వారికి తెలియదు. వీటి యదార్థమైన అర్థము పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. ఆ పాటలు విన్నా సంతోషము కలుగుతుంది, కాని పిల్లలు మర్చిపోతారు. ఇంటిలో ఎవరికైనా దుఃఖము కలిగితే పాటలు వారు కూడా విని చాలా సంతోషిస్తారు. ఇవి చాలా విలువైనవి. ఎవరి ఇంటిలోనైనా గొడవ జరిగితే భగవానువాచ - కామము మహాశత్రువు అని వారికి చెప్పండి. దీని పై విజయము పొందుకుంటే మనము విశ్వానికే రాజులుగా అవుతాము. పుష్పాల వర్షము కురుస్తుంది. జయ-జయ ధ్వనులు వినిపిస్తాయి. సువర్ణ పుష్పాల వర్షము కురుస్తుంది. ఇప్పుడు మీరు ముళ్ళ నుండి పుష్పాలుగా అవుతున్నారు కదా. మళ్ళీ మీ అవతరణ జరుగుతుంది. పుష్పాలు కురుస్తాయని కాదు. కాని మీరే పుష్పాలై వస్తారు. మానవులు సువర్ణ పుష్పాలు కురుస్తాయని అంటారు. ఒక రాకుమారుడు విదేశాలకెళ్ళాడు అక్కడ అతనికి పార్టీ కూడా ఇచ్చారు. వారి కొరకు సువర్ణ పుష్పాలు తయారు చేయించారు. అందరి పై సువర్ణ పుష్పాలు చల్లారు. ఖుషీ కొరకు ఇంత గమనముంచి సత్యమైన బంగారు పుష్పాలు తయారు చేయించారు. బాబాకు అతని రాష్ట్రము మొదలైన వాటి స్థితి మొదలైనవాటి గురించి బాగా తెలుసు. వాస్తవానికి మీరు పుష్పాలుగా తయారై వస్తారు. సువర్ణ పుష్పాలైన మీరు పై నుండి క్రిందకు వస్తారు. పిల్లలైన మీకు ఎంత గొప్ప లాటరీ లభిస్తూ ఉంది! - విశ్వ చక్రవర్తి పదవి లభిస్తూ ఉంది. లౌకిక తండ్రి మీ కొరకు ఇది తెచ్చానని చెప్పినప్పుడు పిల్లలు ఎంతగానో సంతోషిస్తారు. బాబా కూడా అంటున్నారు - మీ కొరకు స్వర్గము తెచ్చాను. మీరు అక్కడ రాజ్యము చేస్తారని తెలుసుకుంటే ఎంత సంతోషముండాలి. ఎవరికైనా చిన్న

బహుమతి ఇస్తే, 'బాబా మీరు మాకు విశ్వచక్రవర్తి పదవినే బహుమతిగా ఇస్తున్నారు, ఈ బహుమతి దాని ముందు ఏపాటిది!' అని అంటారు. శివబాబా స్మృతి-చిహ్నము వెంట ఉంటే, శివబాబా స్మృతి ఉంటుంది. మీకు పదమాలు లభిస్తాయి. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము :-

1. సత్యము(సత్యమైన తండ్రి)తో తిరిగి వెళ్ళాలంటే సదా సత్యంగా ఉండాలి. ఎప్పుడూ అసత్యము చెప్పరాదు.
2. మనము బ్రహ్మాబాబా పిల్లలము. పరస్పరము సోదరీ - సోదరులము. అందువలన అపవిత్ర కర్మలేవీ చేయరాదు. సోదర - సోదరీ భావము తప్ప ఇతర ఏ సంబంధాల భావనలు ఉండరాదు.

వరదానము :- " లోక్ పసంద్ - సభకు టికెట్ బుక్ చేసుకునే రాజ్యసింహాసనాధికారి భవ "

ఏ సంకల్పము లేక ఆలోచన చేయాలన్నా మొదట ఈ ఆలోచన లేక సంకల్పము తండ్రికి ఇష్టమైనదేనా? అని చెక్ చేసుకోండి. తండ్రికి ఇష్టమైనవి స్వతహాగానే లోకానికి ఇష్టమైనవిగా అవుతాయి. ఒకవేళ ఏ సంకల్పంలోనైనా స్వార్థముంటే దానిని మన్ పసంద్ అని అంటారు. విశ్వకళ్యాణార్థమైతే దానిని లోక్ పసంద్ మరియు ప్రభు పసంద్ అని అంటారు. లోక్ పసంద్ సభకు మెంబరుగా అవ్వడం అనగా 'లా అండ్ ఆర్డర్'(నియమానుసారం) రాజ్య అధికారము మరియు రాజ్య సింహాసనాన్ని ప్రాప్తి చేసుకోవడం.

స్లోగన్ :- " పరమాత్మ తోడును అనుభవం చేస్తూ ఉంటే అన్ని (సర్వము) అనుభవం చేస్తూ సురక్షితంగా ఉంటారు. "